సంపుటి : 4
సంచిక : 7
అక్టోబర్ : 2004

రచన
ఇంటింటిపత్రిక

పేజీలు : 100
వెల :
రూ. 20/-

ముఖచిత్రం : **మహిషాసుర మర్దిని** చిత్రకారుడు : **బాలి**

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్: (ఆ) : 27071500 (ఇ) : 27077599
*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net* *www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

నిమిత్త మాత్రుడు
- వసుంధర ... 23
కథాపీఠం : వజ్రసంకల్పం
- డా॥ టి. సుందర్ రాజ్ పెరుమాళ్ ... 31
ఈశోపనిషత్తు - పెద్దాడ వెంకటేశ్వర్లు ... 44
చదువూ బతుకూ - అవసరాల రామకృష్ణారావు ... 47
మరులుగొల్పిన మందహాసం
- వేదుల చిన్న వేంకట చయనులు ... 51
విశ్వరహస్యం - సలీం ... 56
వరసిద్ధులు - ఎలక్ట్రాన్ ... 61
గుఙ్జం ఎగిరినా ఎగరవచ్చు - 'కుంతి' ... 66
బహుమతి - డి.ఆర్. ఇంద్ర ... 71
కథాప్రహేళిక :: ఆటవెలది
- జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి ... 84

## కవితాలంకారికులు

డా॥ సి.నారాయణరెడ్డి ... 2
కలశపూడి శ్రీనివాసరావు ... 22
డా॥ ఈమని సీతారామం ... 46
కిరణ్‌ప్రభ ... 70
డా॥ జె. బాపురెడ్డి ... 74
ఆదూరి సత్యవతీదేవి ... 99

## ప్రత్యేక రచన

ఆంధ్ర సాహిత్య చరిత్ర
- ఆర్వీయార్ ... 11

## శీర్షికలు

ప్రచురణకు స్వీకరించిన కథలు ... 6
పజిలింగ్ పజిల్ ... 8
నిర్వహణ: సత్యం మందపాటి
సాహితీవైద్యం -వసుంధర ... 38
కథా ప్రహేళిక (135 & 136) ఫలితాలు ... 54

## సీరియల్ రచనలు

వై.రాంబాబు & శాయి కథలు - నేపథ్యం ... 28
ఇంత రక్తపాతం ఎందుకు? ... 75
బెంగాలీ: సమరేష్ మజుమ్‌దార్
తెలుగు : ఆర్.వి. లక్ష్మీదేవి
అమెరికాలక్షేపం ... 97
- వంగూరి చిట్టెన్ రాజు

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు, అమెరికా కీలుబొమ్మ పదాలు -డా॥ వేద

శ్రీ పార్థివనామ సంవత్సర ఉగాది సంచికలో ప్రారంభం....
పూర్తిగా తెలంగాణా భాషలో రాయబడిన తొలి తెలుగు నవల
**"ముత్యాల పందిరి"**
రచన : డా॥ పోరంకి దక్షిణామూర్తి

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**
**శాండిల్య మార్కెటింగ్**
5-4-670, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్-500001
ఫోన్:4614641, 4602491
***సంపాదకుడు***
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి
***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

*The Only Magazine Administered by Writers*

# మహిషాసుర మర్దిని

అయిగిరినందిని నందిత మోదిని విశ్వవినోదిని నందినుతే
గిరివర వింధ్య శిరోమది నివాసిని విష్ణువిలాసిని జిష్ణునుతే
భగవతిహే శితి కంఠ కుటుంబిని- భూరికుటుంబిని భూరికృతే
జయ జయహే మహిషాసుర మర్దిని రమ్యక పర్దిని శైలసుతే
సురవరవర్షిణి దుర్ధరదర్శని దుర్ముఖమర్షిణి హర్షరతే
త్రిభువన పోషిణి శంకర తోషిణి కల్మషలోచని ఘోరరతే
దనుజ నిరోషిణి దుర్మదశోషిణి దుఃఖనివారిణి సింధుసుతే ॥జయజయ॥
అయి జగదంబ కదంబవన ప్రియవాస విలాస నివాసరతే
శిఖరి శిరోమణి తుంగహిమాలయ శృంగని జాలయ మధ్యగతే
మధు మధురే మధుకైతవ భంజని కైటవభంజని రాసరతే ॥జయజయ॥
అయినిజ హుంకృతిమాత్ర నిరాకృత ధూమ్రవిలోచని ధూమ్రశిఖే
సమర విశోణిత బీజ సముద్భవ బీజలతాధిక బీజలతే శివ శివ
శుంభవివ శుంభ మహోహవ దర్పిత భూత పిశాచపతే ॥జయ జయ॥

దుర్గాపూజ సందర్భంగా బెంగాలీలో 'దేశ్'లాంటి పత్రికలు చాలా పెద్ద 'పూజ స్పెషల్' సంచికలు ప్రచురిస్తుంటాయి. అలాగే దీపావళికి గుజరాతీ, మరాఠీలలో ప్రత్యేక సంచికలు వస్తుంటాయి. అందులో కొన్ని కేవలం సంవత్సరానికి ఒక్కసారే వెలువడుతుంటాయి. వెల రు. 80/-కి తక్కువ ఉండదు. అయినా ఆ భారీ సంచికలు 'భారీ'గా అమ్ముడు పోతుంటాయి, దేశం నలుమూలలా!

అన్ని పేజీల ఆ పుస్తకాలు అంత తక్కువ ధరకి లభ్యం కావడానికి ఆ ప్రత్యేక సంచికల్లో కొన్ని పదుల లక్షల ఆదాయం తెచ్చే ప్రకటనలు ఉండడం కారణం కావచ్చు. కానీ ఆ భాషాభిమానులు 'కొని' చదివేవారు కావడం ముఖ్య కారణమన్నది నిర్వివాదాంశం. మరి మన తెలుగు వారిలో ఆ చైతన్యం వచ్చే రోజు కోసం ఆశాభావంతో ఎదురుచూడ్డం తప్ప చేయగలిగింది మరేమీ లేదు.

*దసరా శుభాకాంక్షలతో....*

**143**

ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# బుద్ధవరపు జగన్నాథరావు (రమేష్) స్మారక కథా పురస్కారం



ఎప్పుడూ నవ్వుతూ, తుళ్ళుతూ ఉండే రమేష్ పుస్తక ప్రియుడు. పుస్తకాలు చదువుతూ ఆనందం పొందేవాడు. వాటిలోని జోక్సని చెప్తుండడం అతనికి సరదా. సినిమాలంటే - ముఖ్యంగా రాజేంద్రప్రసాద్, చంద్రమోహన్ నటించినవన్నా, జంధ్యాల, బాపుగారలవన్నా తగని యిష్టం. ఇంతటి సరదా మనిషీ ప్రశాంతంగా నిద్రలో ఇహలోకాన్ని వదిలిపెట్టాడు (18-10-2000). ఆ రాత్రి అతనొక్కడే ఇంట్లో. ఇది అతని కుటుంబానికి అశనిపాతం.

రమేష్‌కి ముగ్గురు సోదరీమణులు. తమ్ముడు అమెరికాలో ఉంటున్నాడు. భార్య శ్రీమతి ఉష. ఇద్దరు అమ్మాయిలూ (నర్మత, నందిత) అమెరికాలో ఉన్నారు.

చివరి క్షణాల్లో భార్య కూడా దగ్గిర లేకపోవడం విధి లీల కాక మరేమిటి?

15-6-1947లో జననం. అతన్ని పెంచింది బాబాయి శ్రీ బుద్ధవరపు రంగారావు, పిన్ని సీతాదేవి గారలు. హైద్రాబాద్‌లోని న్యూ సైన్స్ కాలేజీలో డిగ్రీ చదువు. విక్స్ సేల్స్‌మెన్‌గా గణుతికెక్కాడు. ఆ మీదట E-Merck (I) Ltd వారి రీజనల్ మేనేజర్‌గా విశాఖపట్నంలో పనిచేశాడు. చనిపోయే నాటికి స్వంతంగా బ్యాటరీలు బిజినెస్ చేస్తుండేవాడు.

పుత్ర శోకం తలిదండ్రుల పాలిట శాపం. కొంతగానైనా రమేష్‌కి యిష్టమైన పని చేసి తృప్తి చెందుదామనుకుని శ్రీ బి. రామమూర్తి, శ్రీమతి బి. జానకీదేవి దంపతులు ప్రతి యేటా రమేష్ స్మృత్యర్థం 'రచన'లో ప్రచురింపబడిన ఒక కథకు (హాస్య కథ అయితే మేలు) రు. 1000/- పురస్కారం అందజేయాలని నిర్ణయించి, ఆచరణలో పెట్టారు.

అక్టోబరు 2003 - సెప్టెంబరు 2004 మధ్యకాలంలో వచ్చిన కథల్లోంచి ***"గుండెమీద బండ"*** (రచయిత్రి : ***పొత్తూరి విజయలక్ష్మి***) కథ ఈ యేడాది *"బుద్ధవరపు జగన్నాథ రావు (రమేష్) స్మారక పురస్కారం"* అందుకున్నదని ప్రకటించడానికి సంతసిస్తున్నాము. కథా రచయిత్రికి అభినందనలు! ఈ ఎంపికలో సహకరించిన సాహిత్యాభిమాని, రమేష్ కుటుంబసభ్యులు అయిన శ్రీ తా.జ.రావు గారికి కృతజ్ఞతలు.

- సంపాదకుడు

**పురస్కార ప్రదాతలు : శ్రీ బి. రామమూర్తి; శ్రీమతి బి. జానకీ దేవి**

# రచన శాశ్వత నిధి

ఈ ప్రణాళికను సూచన ప్రాయంగా ప్రకటించగానే మంచి స్పందనే లభించింది. '**ఇది అనివార్యం - అత్యవసరం**' అన్న భావన రచనాభిమానులు వెలిబుచ్చారు.

దాదాపు అందరూ వెలిబుచ్చిన అభిప్రాయం - 'మీరు అన్న వంద రూపాయలు చాలా తక్కువ మొత్తం. ఎప్పటికి శాశ్వత నిధి లక్ష్యాన్ని సాధించగలరు?' - అని. ఈ ప్రణాళికను ప్రకటించే సమయంలో మా మదిలో మెదిలిన ముఖ్యాంశం ఒకటే - రచనాభిమానులందరూ వారందించే '**సాయం**' ఎంతయినా పత్రికా నిర్వహణలో ఎంత ఎక్కువ మందిని పరోక్ష భాగస్వాములను చేయగలమన్నది! ఆ కారణంగా అందిన సూచనలను, సలహాలను దృష్టిలో ఉంచుకుని స్థూలంగా ఈక్రింది అంశాలను ప్రకటిస్తున్నాం:

- 'శాశ్వత నిధి'కి విరాళం అందించడానికి కనిష్ట పరిమితి రు. 200/- కాగా గరిష్ట పరిమితి అంటూ ఉండదు.
- తమ స్తోమతును, వీలును బట్టి ఎన్ని దఫాలుగానైనా 'శాశ్వత నిధి'కి విరాళం అందజేస్తూ ఉండవచ్చును.
- 'శాశ్వత నిధి'కి విరాళాలు పంపేటప్పుడు ఆ విషయం స్పష్టంగా తెలియజేయాలి.
- 'శాశ్వత నిధి' ప్రణాళిక క్రింద అందిన మొత్తాలను ఫిక్స్‌డ్ డిపాజిట్ క్రింద ఉంచడం జరుగుతుంది. కేవలం దాని మీద వడ్డీ రూపంలో లభించే మొత్తాన్ని మాత్రమే పత్రిక నిర్వహణా లోటును భర్తీచేయడానికి ఉపయోగించడం జరుగుతుంది.
- పత్రికను నెలా నెలా గతి తప్పకుండా ప్రచురించడానికి తగినంత 'శాశ్వత నిధి' ఏర్పడింది అన్న నమ్మకం కలిగాక ఈ ప్రణాళికను రద్దుచేయడం జరుగుతుంది.
- Cheques/DD's are to be drawn in favour of '**RACHANA**' payable at 'HYDERABAD'.

'**రచన**' పత్రిక నిర్వహణలో పరోక్ష భాగస్వామ్యం స్వీకరించమని రచనాభిమానులను స్వాగతిస్తున్నాం!

- సంపాదకుడు

# సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథలు

- చార్మినార్ - ఎలక్ట్రాన్
- ఆదివారానికి ఇక నాలుగు రోజులే! - ఉషారాణి భాటియా
- ఇండియన్ వేల్యూస్ - ఎస్. నారాయణ స్వామి
- బంధం - ఆదూరి వెంకట సీతారామమూర్తి
- ఆత్మజ్ఞానం - పి.ఎస్. నారాయణ
- విశాలాక్షీ - విగ్రహ ప్రతిష్ఠ - మద్దాళి నిర్మల
- ఒంటరి పోరాటం - పాలెపు బుచ్చిరాజు
- జోడు-తోడు - కేసరి
- నిర్లక్ష్యం - డా॥ శ్రీమతి కొరాారి వాణీచలపతిరావు
- నాగానందం - ఎమ్మెస్వీ గంగరాజు
- అమ్మో!... మళ్ళీ ఢిల్లీకే.... - సోమంచి రామం
- అమ్మ కూచి - బోడపాటి రమేష్
- 'రచన' ఒక వ్యసనం - పెద్దాడ వెంకటేశ్వర్లు
- కుక్కగారు - సి.వి.శాస్త్రి
- నేను సైతం - బలభద్రపాత్రుని రమణి
- ఫర్ ఓల్డ్ మెన్...! - కోరం రాజబాబు
- విషబీజం- జక్కాన సింహాద్రినాయుడు
- ఆకాశంలో మల్లెపూలు - జలంధర
- వ్యాపార వస్తువు - చావా శివకోటి
- కళోపాసన - సోమంచి రామం
- డిటెక్టివ్ నీలు - 'కరుణ'
- విజయం - డా॥ ముక్తేవి భారతి
- అ... అంటే అమ్మ - అనూరాధ
- యుద్ధం ఆగింది - యర్రమిల్లి విజయలక్ష్మి
- రాళ్ళెత్తిన కూలీలు- పాలెపు బుచ్చిరాజు
- మా ఇంటి రామాయణం - పొత్తూరి విజయలక్ష్మి
- పిచ్చి ప్రేమికులు - డా॥ జొన్నలగడ్డ మార్కండేయులు
- పూచిక ముల్లు - నిశాపతి
- పెళ్ళి - ఘండికోట బ్రహ్మాజీరావు
- బ్లేడు ముక్క - జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి
- పోయినోళ్ళు అందరూ మంచోళ్ళు - యడవల్లి రత్నమాల
- సైకో ప్రీప్లానియా - శ్రీలత
- ఫుడ్ చైన్ - డా॥ మూలా రవికుమార్
- అర్ధ భాగం - యెన్నం ఉపేంద్ర
- సౌందర్యపు చిరునామా - సుధారమ
- టర్నింగ్ పాయింట్ - సుధారమ
- కనకాంబరాలు - ఏల్చూరి విజయరాఘవరావు
- చదువు ముద్ద పెట్టదూ...?- ఎ. సువర్ణ
- తీర్థం - పంజాల జగన్నాథం
- వసుధైవ కుటుంబకం - ఇంద్రగంటి శ్రీనివాస శాస్త్రి
- బాడీగార్డ్ - జయంతి కావేరిమణి
- అమ్మో!.... నాన్న!! - సుబ్బరాయుడు కలగోట్ల
- ఎదలో ఒక పొదరిల్లు - శ్వేతాంబరి
- ముంగిట్లో మందారాలు- ఎస్. సుభాషిణి
- తీపి కలయిక - శ్రీఉదయిని
- అత్యవసర పరిష్కారం - శ్రీఉదయిని
- ఫ్రీడం ఫైటర్ - కే.వేం. విజయలక్ష్మి
- రాజధర్మం - శిరంశెట్టి కాంతారావు
- కుక్కకాటుకి నక్క దెబ్బ - ఇచ్ఛాపురపు రామచంద్రం
- మేష ప్రణయోపాఖ్యానము - ముదిగొండ శివకౌముదీ దేవి
- జాసూసి$^3$ - సుగుణ
- పునర్జన్మ - గంటి భానుమతి
- ఇది నా కథ.... బాగుంది కదూ - తుంగతుర్తి వెంకట నారాయణ
- బలి - ఎమ్వీసికె
- లాలాస - వాడ్రేవు రమాదేవి
- ఆడపిల్ల - పెరుమాండ్ల శ్రీదేవి
- అప్పన్నా తనా మనా - వసుంధర
- కొండనాలక్కి మాటొత్తదేటి? - శింగిశెట్టి సంజీవరావు
- మేడిపండ్లు - జి.ఎస్. లక్ష్మి
- యజమాని - శాంతీప్రభాకర్
- స్థితప్రజ్ఞత - వాలి హిరణ్మయీ దేవి
- సంకల్పం - నాదెండ్ల అనూరాధ
- బతికిన కథ - తమిరిశ జానకి
- ఒర్ది - అంబల్ల జనార్దన్
- గాలి మళ్ళింది- యర్రమిల్లి విజయలక్ష్మి
- నిమజ్జనం - ఎల్.ఆర్.స్వామి
- మధ్యతరగతి - మందుభాగ్యం - వెల్చేరు చంద్రశేఖర్
- గొడుగు - డా॥ శ్రీమతి కొరాారి వాణీచలపతిరావు
- సదభిప్రాయము - వియోగి
- మనిషి-మనీషి -మూలా సుబ్రహ్మణ్యం
- రుగ్మత - కప్పగంతుల వేంకటరామం
- విరియని పూలు - శారద
- అడ్డా - కొలనుపాక మురళీధరరావు
- సమస్య - డా॥ మానేపల్లి
- మౌనమే నీ భాష - సి. ఉమాదేవి
- తులసెమ్మ కొడుకు- వారణాసి నాగలక్ష్మి
- విప్లవం - పులిపాక వేణుగోపాల్
- విషం - ఛాయామల్లిక్
- ప్రస్థానం - జి.ఎస్.కె. కరీముల్లా
- ఎప్పటికీ ప్రేమికులే గొప్ప - శ్రీసుభా
- అనగనగా ఒక ప్రేమకథ - డా॥ ఎం. సుగుణారావు
- నా 'లో' వెలుగు.... - యల్లాప్రగడ
- పుత్రోత్సాహం - అనిశెట్టి శ్రీధర్
- సీమాంతరం - పురాణపండ రంగనాథ్
- యుద్ధకాండ - కనకదుర్గ
- మార్పు- తాడికొండ కె. శివకుమార శర్మ
- ఎండ్‌గేమ్ - డా॥ ఎ. సుబ్బారావు
- వికసించే పుష్పాలు - యు. కృష్ణమూర్తి రాయలు
- విషయం చిన్నదే! - టి. కళాధర్
- కళా కళ్యాణి - తుర్లపాటి రాజేశ్వరి

◆

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **అమెరికా బేతాళుడి కథలు** *(రెండవ ముద్రణ)* | సత్యం మందపాటి | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 2. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 3. | **తెలుగువాడు పైకొస్తున్నాడు-తొక్కేయండి!** | సత్యం మందపాటి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **చెట్టు క్రింద చినుకులు** | సత్యం మందపాటి | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 5. | **గవర్నమెంటాలిటీ కథలు** | సత్యం మందపాటి | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 6. | **మేడ్ ఇన్ అమెరికా** | సత్యం మందపాటి | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 7. | **కథామహల్ - 2000** | 25 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 8. | **నేనూ-చీకటి** (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 10. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 11. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 12. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 13. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 14. | **డా॥ చిత్తర్వు మధు కథలు** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 15. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 16. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 17. | **ఎన్నారై కథలు** | సత్యం మందపాటి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 18. | **చీకటిలో చందమామ** *(నవల)* | సత్యం మందపాటి | . . . | రు. 45-00 | రు. 35-00 |
| 19. | **జనారణ్యం** *(జనాభా సమస్య మీద సాధికార కథా వ్యాసావళి)* | ఎలక్ట్రాన్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 20. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 21. | **గణిత విశారద** *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 22. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **శ్రీ తిరుపతి వేంకటేశ్వర వచనములు - శ్రీకృష్ణహేల** | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 45-00 | రు. 35-00 |
| 24. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 25. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 26. | **ఆత్మధృతి** | ఆదూరి వెంకట సీతారామమూర్తి | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 27. | **వెలుగు వాకిట్లోకి....** | శ్రీరాజ్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 28. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 29. | **మధుమేహంపై విజయపథం** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 30. | **బంగారు రోజులు** *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 31. | **నివేదన** *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 32. | **ఇరాక్ డైరీ** | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 33. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 34. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 35. | **పసిడి మనసులు** | జి. జానకిశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 36. | **అమెరికా తెలుగు కథానిక** | 29 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |

*A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI*

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్‌ట్రస్ట్

1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

## సాహితీ వైద్యం

నిర్వహణ: వసుంధర



## ముందుమాట

మాకు తెలిసి స్వతంత్ర భారతం ఆవిర్భవించిన కొత్తలో తెలుగులో బాల సాహిత్యానికి పట్టుగొమ్మలైన మాసపత్రికలు 'చందమామ, 'బాల'. ప్రధానోద్దేశ్యం బాలల విజ్ఞాన వినోద వికాసాలే అయినా 'చందమామ' జానపద వాతావరణానికీ, 'బాల' సమకాలీన సమాజానికీ ప్రాధాన్యమిచ్చేవి. విభిన్న పద్ధతులలో బాలల జిజ్ఞాసకు ప్రాణం పోస్తూ వారి అభిరుచిని పెంచే ఉత్తమ రచనలతో నిండిన ఈ రెండు పత్రికలూ నాడు బాలలకు తల్లిదండ్రులిచ్చే వరాలు. 'చందమామ'లోని 'విచిత్ర కవలలు' వంటి సీరియల్ నవలలు, 'రాము-సోము' తరహా నీతి కథలు, 'ఎందుకో తెలుసా' అంటూ ప్రకృతి వింతల విశ్లేషణ, ఇంద్రజాలపు మర్మాలు, జానపద కథలు, సామెత కథలు, బాల గేయాలు అప్పటి వారు ఎప్పటికీ మరువలేరు. కాలానుగుణంగా మార్పులు సంతరించుకుంటూ తనదైన ప్రత్యేకతతో ఇప్పటికీ కొనసాగుతున్న 'చందమామ' గురించి ఇక్కడ ఎక్కువ చెప్పదల్చుకోలేదు. అయితే 'చందమామ' పాత సంచికలు సీడీలుగా లభ్యమైతే నేటి బాలలకు అదనపు ప్రయోజనమని మా భావన.

'బాల' పత్రికలో 'లటుకు - చిటుకు' హాస్య శీర్షిక నేటి 'బాపు' కార్టూన్ల స్థాయిలో ఉండేది. సైన్సు పాఠాలు పాఠ్యపుస్తకాల విశేషాలను పిట్టకథలంత వినోదాత్మకంగా చెప్పేవి. 'కాళ్ళాగజ్జి' పాటలో కాళ్ళ గజ్జికి మందును వెతికే పరిశీలన ఉండేది. 'నాలుగు కొమ్మలు' వంటి ఉత్కంఠభరితమైన సీరియల్సు కథను చెప్పే పట్టు నేర్పేవి. 'అడ్డులేదు' వంటి సాంఘిక నాటికలు సామాజిక స్పృహకు దోహదం చేసేవి. 'చలిగాడు' వంటి గేయాలు కథ, లయ, సందేశం నింపుకుని ఆకర్షించేవి. 'సామెత కథలు' సామెతల పట్ల సంపూర్ణ అవగాహన కలిగించేవి. 'పురాణ కథలు' విశ్లేషణాత్మకంగా ఉండేవి. చమత్కారం గిలిగింతలు పెట్టేది. భాష కవిత్వంలా ఉండేది. బొమ్మలు కుతూహలాన్ని రేకెత్తించేవి. నిర్మాణాత్మకమైన వినోదాన్నిచ్చే 'బాల' వంటి పత్రిక ఎందుకో తొందరగానే మూత పడింది. ఆ తరహాలో ఆ స్థాయి పత్రిక మళ్ళీ రాకపోదా అనుకున్నాం. దశాబ్దాలు గడిచిపోయాయి. ఇంకా అలాంటి 'బాల' కోసం ఎదురుచూస్తూనే ఉన్నాం. నేటి బాలలకు బాల్యం లోటు అంటారు. 'బాల' కూడా వారికి లోటయింది.

'బాల' పత్రికను అపురూపంగా తీర్చిదిద్దిన ఘనత శ్రీ న్యాయపతి రాఘవరావు, వారి శ్రీమతి కామేశ్వరిలది. రేడియో అన్నయ్య, అక్కయ్యలుగా సుపరిచితులైన వీరి గురించిన ప్రస్తావన సెప్టెంబరు 'రచన'లో చూడగానే పాఠకులతో 'బాల' గురించిన మా భావాలు పంచుకోవాలని పించింది. రేడియో అన్నయ్య శతజయంతి ఉత్సవాల సందర్భంగా నాటి 'బాల' సంచికలను సీడీలుగా విడుదల చేస్తే నేటి బాలలకు, సాహితీ పరిశోధకులకు ఎంతో ప్రయోజనం. శ్రీ న్యాయపతి రాఘవరావు, 'బాల' చిరస్మరణీయులన్నది నిర్వివాదాంశం.

శుభాకాంక్షలతో

న్యూజెర్సీ — వసుంధర

### ఉత్తరాలు

*ఎస్.వి., టారిటౌన్ (అమెరికా)*

*"…. మీ నవల 'శ్రీరాముని దయచేతను' నా జీవితంలోని ఓ ముఖ్యఘట్టానికి ప్రతిబింబంలా అనిపించి ఈ లేఖ వ్రాస్తున్నాను. అందులోని కొన్ని పాత్రలు నాకు నిజ జీవితంలో తటస్థపడ్డాయి…."*

▼ వాస్తవానికి ఎంత దగ్గరగా ఉంటే అదంత గొప్ప కథ అనేవారిని ఖండించని మాకు కూడా మీరు చెప్పిన సామ్యాలు ఆశ్చర్యాన్ని కలిగించాయి. మీ ఉత్తరంలోని విశేషాలూ కథలాంటి ప్రయోజనమే ఇవ్వగలవనిపించి వాటిని పాఠకుల ముందు చర్చిస్తున్నాం.

*"…..నలభై సంవత్సరాల క్రితం మా పెద్ద ఆడపడుచు కులాంతర వివాహం చేసుకున్నారు. మావారు తండ్రితో, 'మీకు కావలసింది సంఘమా, కూతురి సంతోషమా' అంటే ఆయన కూతురి సంతోషమే ముఖ్యమని ఆ కొత్త దంపతుల్ని ఇంటికి ఆహ్వానించారుట. ఆయన ఆశీస్సుల ప్రభావమేమో ఆ దంపతులు అందరి మన్ననలూ పొందారు. నాకు తెలిసి అటు పుట్టింటా ఇటు అత్తింటా ఎవరూ వారిని అనాదరణ చేయలేదు. మా చిన్నాడపడుచు అత్తగారు 80 సంవత్సరాల పాతకాలపు వితంతువు. ఆవిడకూడా మా వదినగారి చేతివంట తిని మెచ్చుకున్నారు. తల్లిదండ్రులు పక్కన నిలబడి పెళ్ళి చేస్తే ఆ దంపతులని ఏమనడానికీ సంఘం కూడా వెరుస్తుందనిపించింది…."*

▼ ఈ విషయం ప్రతితరంలోనూ ఋజువౌతూనే ఉంది. ఐనా కొత్త తరాలు తాము విడిచిపెట్టలేని ఛాందసాలను పాత తరాలకు అంటగడుతూంటారు. అందుకే చరిత్ర పునరావృతమవుతూంటుంది.

*"…. రెండు సంవత్సరాలక్రితం మా పెద్దబ్బాయి మా అనుమతితోటే మా ఆధ్వర్యంలోనే ఓ అమెరికన్ అమ్మాయిని పెళ్ళి చేసుకున్నాడు. మా దంపతులము ఈ నిర్ణయము తీసుకుందుకు మూడు సంవత్సరాలు పట్టింది. చాలా తర్జన భర్జనలు పడ్డాము. సన్నిహితులు, కుటుంబసభ్యులు ఏమనుకుంటారోనని చాలా ఆందోళన పడ్డాము. ఆలోచించగా మా భయాలన్నీ బంధుజనం ఏమనుకుంటారోనన్న ఆలోచన వలన అనిపించింది.*

*(తరువాయి పత్రికలో చదవండి)*

ముఖ్య గమనిక : 'సాహితీ వైద్యం'కి సంబంధించిన ఉత్తరాలు, కథలు మొదలైన వాటిని మళ్ళీ ప్రకటించే వరకూ 'రచన' చిరునామాకే పంపాలి. కవరు మీద "సాహితీవైద్యం శీర్షికకు" అని స్పష్టంగా రాయాలి.

--సం॥